


"మతిమరుపట - మతిమరుపు ! నాకు మతిమరుపట. కొత్త వాళ్ళంటే ఈ కంపెనీల వాళ్ళందరికీ చౌక. ట్రైనీ లంటే మరీ చులకన. ఈయన మాత్రం మేనేజర్ ఎట్లా అయ్యాడో?" మేనేజర్ చీవాట్లకు కుమిలిపోతున్నాడు సేల్స్, ఇంజనీర్ ట్రైనీ విజయ్‌కుమార్.

"నాకు మతిమరుపట ! మొదటి నెలలోనే లక్షా తొంభై మూడు వేల రెండు వందల ఏభై రెండు రూపాయల విలువ కలిగిన మెషినరీని అమ్మి రికార్డు సృష్టించిన నాకు, మతిమరుపట ! చూడండి, అయిదు నెలల క్రితం మాట ఎంత విపులంగా గుర్తుందో? ఇలా, మొదటి నెలలోనే ఇంత రికార్డు ఏ సేల్స్ ట్రైనీ అయినా సృష్టించాడా? ఉండడు. నేనే ఫస్ట్. అజారుద్దీన్ సెంచరీల్లా !" కుమిలిపోతున్న విజయ్‌కుమార్‌కు కొంత సపోర్టు దొరికింది. తన్ను తాను సమర్థించుకోసాగాడు.

"చూడండి ! నాకు ఎంత జ్ఞాపకశక్తి ఉందో ! అజారుద్దీన్ సెంచురీలు వెంటనే జ్ఞాపకం రావడమంటే మాటలా? నాకు మతిమరుపు అన్నందుకే గదా ఆ రోజు దద్దోజనం మాస్టారుగాడితో గొడవ పెట్టుకుని, ఆయన నాలుగు పలకల నల్లకళ్ళజోడుని దొంగతనంగా దాచి అల్లరిపెట్టింది? చూశారా, చిన్నప్పటి మాస్టారి కళ్ళజోడు షేపు కూడా భలేగా గుర్తుంది. మరి, నాకు మతిమరుపు అంటాడేం - మా మేనేజరు?"

అర్థం కాకుండా అవస్థపడిపోతున్నాడు విజయ్‌కుమార్.

"నావల్లనే రెండు లక్షల రూపాయల ఆర్డర్ మిస్సైందని గొడవ చేస్తున్నాడు మేనేజర్. వాళ్ళు నన్ను రమ్మంది శనివారం. అయితే శుక్రవారం నేను పోలేదని వాళ్ళు వేరే కంపెనీ వాళ్ళకు ఆర్డరు ఇచ్చారు అంటాడు మేనేజర్ ! ఇందుకు నా మతిమరుపే కారణమట !" "తన సేల్స్ రికార్డ్స్ చూసి మేనేజరుకు ఈర్ష్య, అసూయలా ఉంది" అనుకుంటూ, అద్దాల కాబిన్‌లోకి తొంగి చూశాడు విజయ్‌కుమార్.

ఫోన్‌లో ఏదో మాట్లాడుతూ, ఓరగా తననే చూస్తున్నాడు మేనేజర్. అది మరీ కోపం తెప్పించింది విజయ్‌కుమార్‌కు. అంతలో అనుకోకుండా ఎదురుగా ఒక అమ్మాయి వచ్చి కూర్చుంది. లోన మాడిపోతున్నా, వృత్తిధర్మం గుర్తుకు వచ్చి, ముఖంపైకి చిర్నవ్వు తెచ్చుకుంటూ ఆమెని సాదరంగా పలుకరించాడు.

"కూర్చోండి మేడమ్ ! సారీ, కూర్చునే ఉన్నారు కదా టీ, కాఫీ? " అంటూ తడబడుతూ అడిగాడు.

ఆమె మౌనంగా తననే చూస్తుండడంతో తనే "రెండు టీ" ఆర్డర్ చేశాడు విజయ్‌కుమార్. !

ఓరగా మేనేజర్ గదివైపు చూశాడు విజయ్‌కుమార్. మేనేజర్ గుర్రుగా తననే చూస్తున్నట్లనిపించి మరీ ఉడుక్కున్నాడు విజయ్‌కుమార్.

'ఆ మేనేజరుకు బుద్ధి వచ్చేలా, తంతే గుద్దినట్లుగా, ఆ క్రూర మేనేజర్ కళ్ళముందే ఒక బేరం కుదిరించెయ్యాలి. ఈమెతో మంచిగా ప్రవర్తించి, ఎలాగైనా సరే ఒక బేరం అంటగట్టాలి' అని గట్టిగా నిశ్చయించుకున్నాడు విజయ్‌కుమార్.

"మేడం ! మేము అంటే మా కంపెనీ


# DIPLOMA ADMISSION
# CORRESPONDENCE COURSES

The Department of Distance Education, Indiana Academy of Management Science conducts six months PG & UG DIPLOMA COURSES of the 'Institute of Law & Management' through correspondence. Admission for the following courses are Open throughout India. Diplomas awarded by ILM are under Govt. of Tamil Nadu Act 27 of 1975 and valid throughout the country. Only limited seats are available.

**Post-Graduate Diplomas**

* Personnel Management & Industrial Relations
* Labour Law
* Business
* Marketing
* Production
* Materials
* Finance
* Journalism
* Public Relations
* Administrative Law & Management

Eligibility: Graduates

**Non-Graduates Diplomas**

* Marketing
* Banking
* Business
* Sales
* Hotel Management
* Interior Decorations
* Calisthenics
* Small Industry Management
* Sanskrit
* Advanced Accountancy
* General Law

Eligibility: SSLC/Matric/PUC/Inter/PDC/HSC.

Also pass Privately in One Sitting B.Com/M.Com. SSLC/Graduates eligible. Above 21/25 years eligible without previous qualifictions. MBA/MA of Newport University, California, USA Fully Approved Degree through correspondence.
Interested candidates may apply for 'FREE PROSPECTUS' to the Executive Director (Diploma Admission), Indiana Academy of Management Sciences, Post Box No. 1108, 1083, Mettupalayam Road, Coimbatore-641 002. Tamil Nadu.

వద్దెనిమిది రకాల పంపులను, వాటికి కావలసిన మోటార్లను, ముప్పై ఏడు రకాల వాల్వులను ఉత్పత్తి చేస్తుంది. ఇవిగోండి టెక్నికల్ డీటైల్స్..." అంటూ వాటికి సంబంధించిన వివిధ కరపత్రాలను, గ్రాఫ్స్ షీట్స్‌ను ఆమె ముందు కుప్ప పోశాడు. ఒక్కోదాన్నీ తీసి, ఏకధాటిగా వివరిస్తున్నాడు.

అంతలో అటెండర్ టీ తెచ్చి టేబిల్ పైన ఉంచాడు. విజయ్‌కుమార్ తన వాక్ప్రవాహంలో తనే కొట్టుకుపోతున్నాడు. ఆ ఎదురుగా కూర్చున్న ఆమె కోపంగా, ఆ టీ కప్పు ఎత్తి విజయ్‌కుమార్ నెత్తిన పోసి విసురుగా వెళ్ళిపోసాగింది.

విజయ్‌కుమార్ ఆశ్చర్యంలో నుంచి, షాక్‌లో నుంచి తేరుకునేలోపున మేనేజర్ పరుగున వచ్చి - "లేడీ కస్టమర్స్‌తో మర్యాదగా నడచుకోవటం రానివాడా ! పనిలో నుంచి నిన్ను డిస్‌మిస్ చేస్తున్నాను" అంటూ అరిచాడు.

వేగంగా పోతున్న ఆమె ఆగిపోయింది. ఆవిడ దగ్గరకు పరుగున వెళ్ళాడు మేనేజర్ - "సారీ మేడమ్ ! ఏమైనా అతను మిస్ బిహేవ్ చేస్తే, అతని తరవున నేను క్షమాపణ కోరుతున్నాను. అతన్ని ఇప్పుడే డిస్-మిస్ చేస్తున్నాను" అన్నాడు మేనేజర్ గుడ్లురుముతూ.

"సారీ సార్ ! అంత పనీ చేయకండి. రేపట్నుంచి మా బ్రతుకులు బజారుపాలౌతాయి. 'ఈ రోజు శనివారం కదా - ఆఫీసు ఒంటిగంటకు అయిపోతుంది - అక్కడికి వస్తే నేరుగా సినిమాకు పోదాం' అని చెప్పబట్టి వచ్చాను. తీరా ఇక్కడ ఏమీ ఎరగనట్లు, కస్టమర్ను చేసి మాట్లాడుతుంటేనూ..." అని, పరుగున పోయి, కన్నీళ్ళు నిండిన కళ్ళతో భర్త తలపైన తన పైటకొంగుతో తుడవసాగింది విజయకుమారి.

"మొదటే అనుకున్నాను - ఎక్కడో చూసినట్లుందే ఈ ముఖం అనీ... ఇదా అసలు సంగతి !" బుర్ర గోక్కోసాగాడు విజయ్‌కుమార్.

తల పట్టుకున్నాడు మేనేజర్. ★

# ముంజాములౌర

-రాయపెద్ది వివేకానంద్

"సార్..."

యధాలాపంగా పనిచేసుకుంటున్న నేను ఆ పిలుపు విని తలెత్తాను. ఎదురుగా సౌదామిని. నా సెక్రటరీ.

"ఎస్..." చెప్పండన్నట్టుగా చూశాను.

"మీ లీవ్ శాంక్షన్ అయిందట సార్. ఇందాకే డి.ఎమ్. గారి నుంచి కాల్ వచ్చింది".

"వ్వాట్?" ఆనందంతో గంతేసినంత పనిచేశాను.

"ఎస్ సార్.. ఇట్స్ ట్రూ" అంటూ తిరిగి తన సీట్ దగ్గరకు వెళ్ళిపోయింది.

ఓ ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో డైరెక్టరుగా పనిచేస్తున్నాను. ఈ ప్రైవేటు ఫర్ములో సెలవు దొరకటమంటే బ్రహ్మ ప్రళయమే. దాదాపు ఆరు నెల్ల నుంచి ప్రయత్నిస్తున్నాను. కనీసం ఒక నెలరోజుల సెలవు దొరుకుతుందేమోనని. సెలవుల్లో వినీ, పిల్లలతో కలిసి కాశ్మీర్, డార్జిలింగ్ చూసి రావాలని నా ఆకాంక్ష.

"మీకు తెలియందేముంది మిష్టర్ రావ్? ఓ పది, పదిహేను రోజులకయితే ఇవ్వగలం కానీ, నెలంటే చాలా ఇబ్బందవుతుంది. అదీకాక మీరు లేకపోతే..." అని ఎప్పటికప్పుడు ప్రాధేయపడేవాడు డి.ఎమ్.

నిజానికి, ఎప్పుడు కావాలంటే అప్పుడు నా సెలవు సౌకర్యాన్ని వినియోగించుకే హక్కు నాకున్నమాట వాస్తవమే కానీ, పని విడిచి అలా బాధ్యతా రహితంగా వెళ్ళటం నాకే నచ్చేది కాదు.

ఒకటిరెండుసార్లు అవకాశాలు వచ్చాయి. కానీ వినీలకో, నాకో అనారోగ్యం వల్ల వీలైంది కాదు. ఆఖరికి, ఇంతటి ఎదురు చూపుల పర్వం తర్వాత వచ్చిందీ అవకాశం.

నిజంగా వినీల వింటే చాలా ఆనందిస్తుంది.




అవకాశం ఉండీ కూడా శెలవు పెట్టడం లేదన్నది తన మరో అపవాదు.

అప్పుడు గుర్తొచ్చింది. వినీలకు వారం క్రితమే జ్వరం వచ్చి తగ్గిందని, కాస్త నీరసంగా ఉందని.

నాన్సెన్స్' ఈసారి ఏది ఏమయినా ఆగదల్చుకోలేదు. ముందుకు పోవటానికే నిశ్చయించుకున్నాను. హనీమూన్ సరదా ఎలాగూ తీరలేదు. కనీసం ఇద్దరు పిల్లలు పుట్టాక ఇప్పుడైనా వెళ్దాం అని గట్టిగా నిర్ణయించుకున్నాను.

అదీకాక, ఇంట్లో ఇప్పుడే స్తబ్దత పొరలు పొరలుగా పేరుకొంటూంది. రోజులు గడిచే కొద్దీ అది పెరగటమే తప్ప తరిగే సూచనలు కనిపించటంలేదు. నా ఆఫీసు వ్యవహారాలు, అదీ - ఇదీ అని ఇన్నాళ్ళూ వినీలను దాదాపుగా నిర్లక్ష్యం చేశాననే చెప్పాలి. అయితే ఈ విషయంగా నా మనసులో పశ్చాతాపం లేకపోలేదు, కానీ తనకు తెలిపే అవకాశం రాలేదంతే!

అందుకే ఈ సెలవు, ఈ కాశ్మీర్ ప్రయాణం. తనకు చెప్పి ఒక్క సారిగా సర్‌ప్రైజ్ చేద్దామన్న చిలిపి ఊహ వచ్చింది.

వెంటనే ఇంటికి ఫోన్ చేసి విషయం అంతా చెప్పాను. తను కూడా నా అంత ఆనందం పడుతుందని ఊహించాను. కానీ అందుకుభిన్నంగా,


"మొన్న నన్ను చూసిన డాక్టరు ఏమన్నారు?" హఠాత్తుగా అంది.

"ఏముంది సాధారణ జ్వరమే. అయినా తగ్గిందిగా?"

"కాదులెండి. మీరు నానుంచి ఏదో దాస్తున్నారు. బహుశా నాకు ఏ హార్ట్ ఎటాకో అని చెప్పి ఉంటారు. అందుకే ఈ పిచ్చి దానికి చివరి సారిగా కాశ్మీర్ చూపుదాం అనుకుంటున్నారు కదూ?"

అంతే! తెరలు తెరలుగా రాబోయిన నవ్వు ఆపుకోవటం నాచేత కాలేదు.

సెక్రటరీ నా వంక వింతగా చూస్తుండిపోయింది. ◆


మీరు చదివారా??
మరోసీత యువసీరియల్ (20-11-88 విడుదల) నండూరి విఠల్ రు. 25-00
జోగబాల కొమ్మూరి వేణుగోపాలరావు ఆంధ్రప్రభ సీరియల్ రు 20-00
కరుణ స్వాతి సీరియల్ " రు. 30-00
అసలు పెళ్ళాలు-కొసరు పెళ్ళాలు పైడిపాటి సుబ్బరామశాస్త్రి రు. 27-00
మానసగీతం చిట్టిబాబు రు. 20-00
ప్రేమశిలాబాలు కె.వి. రెడ్డి రు. 22-00
మహాభారతం (నాలుగు భాగాలు) ఉషశ్రీ ఆంధ్రప్రభ సీరియల్ రు. 113-00
వాల్మీకి రామాయణం (నాలుగు భాగాలు) దేవరకొండ చిన్నికృష్ణశర్మ రు. 96-00
తెలుగు సామెతలు ఉప్పులూరి మురళీకృష్ణ రు. 9-00
నేడే అడ్వాన్సుతో మీ ఆర్డరు పంపండి!
ప్రశాంతి పబ్లికేషన్స్
ఫోన్: 66326
20-11-88 విడుదల
అతడు మగ భార్య ఆమె ఆడ భర్త
వారిద్దరి మధ్య నడచిన నవ్వుల పువ్వుల కథ

శైలకుమార్ రచించిన
ఆంధ్రప్రభ వీక్లీ సూపర్‌హిట్ సెన్సేషనల్ నవల
త్వరలో సినిమాగా వస్తున్న
వరుడు కావలెను
వెల: రు. 25/-
తప్పక చదవండి
BHARGAVA ADS